క్లుప్తంగా

వెదురువాడలో ఆరోగ్య సురక్ష శిబిరం


శిబిరంలో ప్రజలకు వైద్యసేవలందిస్తున్న వైద్యులు

బొండపల్లి: మండలంలోని వెదురువాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష–2లో భాగంగా దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.సత్యవతి ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యాధికారి సత్యవతి, గజపతినగరం సీహెచ్‌సీ వైద్యనిపుణులు సుమారు 260 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యశిబిరాన్ని ఎంపీడీఓ హరిహరరావు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గరిష్ట వేతనం అందేలా పనులు చేయాలి


ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం అందేలా వేతనదారులు కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులను చేయాలని ఎంపీడీఓ ఎస్. హరిహరరావు సూచించారు. మండలంలోని బి.రాజేరు గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. వేతన దారుల మస్తర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో వేతనదారుల కోసం తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.

రక్తదాన శిబిరం


రక్తదాతను అభినందిస్తున్న వంశీకృష్ణ

చీపురుపల్లి: స్థానిక లయన్స్ క్లబ్‌లో వైశ్య యూత్, మెగా అభిమానులు మంగళవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. బుధవారం సినీనటుడు రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ జెడ్‌సీ బెల్లాన వంశీకృష్ణ ప్రారంభించారు. మెగా అభిమానులు 25 మంది రక్త దానం చేశారు.ఎస్.వి.జి.శ్రీనివాసరావు, కింతలి మధు, రమణ, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్


చందులూరులో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ దళాలు

లక్కవరపుకోట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాలు గొల్జాం, కిత్తన్నపేట, చందులూరు, గేదులవానిపాలెం గ్రామాల్లో కేంద్ర సాయుధ దళాలు ఎస్.కోట సీఐ ఉపేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత ఎన్నికల నిర్వహ ణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగించుకోండి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చీఫ్ నోడల్ అధికారి సునీత

కొత్తవలస: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని చీఫ్ నోడల్ అధికారి పి.సునీత సూచించారు. స్థానిక సబ్బవరం రోడ్డులోని 206 పోలింగ్‌బూత్ పరిధి ఓటర్లకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగించు కోవాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తమటపు రమేష్, వీఆర్‌ఓ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగుపడిన పేదల ఆర్థిక పరిస్థితి


మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

- సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం
- పారదర్శకంగా పథకాలు అమలు చేశాం
- సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు చేరువ
- మంచి చేశామనిపిస్తేనే ఓటు వేయండి
- మోసకారి చంద్రబాబును నమ్మవద్దు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదలఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గరివిడి మండలంలోని శేరీపేటలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ ఈ అయిదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామని,ప్రతీ కుటుంబానికి మేలు చేసి చూపించామన్నారు. మీ కుటుంబానికి మంచి జరిగిందా లేదా అని ఆలోచన చేసి, మేలు చేశామనిపిస్తేనే తమకు ఓటు వేయాలని సీఎం జగన్ ప్రజలను అడుగుతున్నారని, మంత్రిగా తాను కూడా అదేమాట చెబుతున్నానని అన్నారు. తాము మంచి చేశామనిపిస్తేనే ఓటు వేయండి అని సీఎం జగన్‌లా అడిగిన వారు దేశంలో ఏ ముఖ్యమంత్రీ లేరన్నారు. పాదయాత్రలో, 2019ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీ ఎం జగన్ అమలు చేశారన్నారు. శేరీపేట గ్రామస్తులకు ఈఅయిదేళ్లలో వివిద పథకాల రూపంలో రూ. 9కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేశామ ని చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయా న్నే గ్రామ వలంటీర్ల ద్వారా వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు ఇంటి వద్దనే పింఛన్ డబ్బులు పంపిణీ చేయించామని, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలందేలా చేశామని, రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే ఎరువులు,విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చామని, ఇది నిజమా కాదా అన్నది రైతులు చెప్పాలని ప్రశ్నించారు.

పేదలకు మేలు జరిగితే సహించలేకపోతున్నారు

పేదలకు మేలు జరిగితే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఆపార్టీ నాయకులు సహించలేకపోతున్నారని మంత్రి బొత్స మండిపడ్డారు. పేదింటి పిల్లలు కూ డా ఇంగ్లిష్ మీడియం చదువులు చదువుకోవాలనే ఉద్దేశంతో సీఎం జగన్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టారని చెప్పారు. పిల్లల చదువులకు పేదరికం అడ్డం కాకూడదని అమ్మఒడి, విద్యా కానుక, విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. పేదల కోసం ఆలోచన చేసే వ్యక్తి సీఎం జగన్ అని, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలే అందుకు నిదర్శనమని అన్నారు. గత టీడీపీ పాలనలో పింఛన్‌తో పాటు అరకొరగా అమలు చేసిన పథకాలు కావా లంటే ప్రజలు జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షణ చేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. చంద్రబాబు 2014లో డ్వాక్రా, రైతు రుణమాఫీతో పాటు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటి ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని, మళ్లీ మోసం చేసేందుకు కూటమిగా వస్తున్నారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈ గ్రామంలో ఏ అభివృద్ధి అయినా అది మా హయాంలోనే జరిగిందని, అదే ధైర్యంతో మీముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామని చెప్పారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు, స్థానిక సర్పంచ్ పిల్లా రామయ్యమ్మ, నాయకులు పిల్ల ఆదినారాయణ, జమ్ము కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ జి.శ్రీరాములనాయుడు, సచివాలయ కన్వీనర్ పొన్నాడ కుమార్, పలు పంచాయతీల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మరింత సంక్షేమం,అభివృద్ధి అందిస్తాం...


గొల్లపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ప్రతి ఇంటికీ మేలు చేశాం..ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


కాటికాపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ ఈ అయిదేళ్ల పాలన సాగించారని, రానున్న ఎన్నికల్లో తమను మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తే మరింత సంక్షేమం, అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని చిన్నరావుపల్లి, పెదరావుపల్లి, గొల్లపేట, కాటికాపల్లి గ్రామాల్లో రాష్ట్ర కొప్పల వెలమకార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మండల నాయకులతో కలిసి మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మె ల్యేకు ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అయిదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం నెరవేర్చారన్నారు. అన్ని వర్గాల ప్ర జల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేయడంతో పాటు పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందేలా సీఎం జగన్ గ్రామసచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు–నేడులో భాగంగా పాఠశాలల రూపురేఖలు మార్చామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని వివరించారు. గత టీడీపీ పాలనకు ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనకు తేడాలను ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ, ఎల్లోమీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని, ఆ పార్టీ నాయకుల బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయుడుబాబు మాట్లాడుతూ గతం కంటే అధిక మెజార్టీతో ఎమ్మె ల్యే కడుబండిని, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించుకుందామన్నారు. ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పీతల కృష్ణ, బూసాల దేముడు, ఎంపీటీసీ కిలపర్తి పరదేశినాయుడు, పార్టీ నాయకులు పల్లా భీష్మ, డి.ఎం.నాయుడు, పెదిరెడ్ల సూరిబాబు, ఎస్.గణేష్, వెంకన్నపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు రూ.లక్ష విరాళం


చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ నిర్వాహకులకు చెక్కు అందజేస్తున్న ఇండిసిల్ కంపెనీ ప్రతినిధులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలోని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు మెరకముడిదాం మండలంలోని గర్భాం గ్రామంలో ఉన్న ఇండిసిల్ హైడ్రోపవర్, మాంగనీష్ లిమిటెడ్ కంపెనీ సీఎస్ఆర్‌లో భాగంగా రూ.లక్ష విరాళం అందించింది. చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌లో ఆ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ జి.రామకృష్ణకు ఇండిసిల్ కంపెనీ యూనిట్ హెడ్ వాకాడ గోపి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు మంగళవారం చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కొండపాలెం పంచాయతీ వైస్ సర్పంచ్ బమ్మిడి కార్తిక్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.కుమార్, ఇండిసిల్ కంపెనీ ప్రతినిధులు ఉప్పు శ్రీనివాసరావు, పక్కి శ్రీనివాసరావు, సరిది రాంబాబు, సెంటర్ ప్రతినిధు లు సివిల్ వేణు, మూర్తి, అప్పలనాయుడు,పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న సి.ఐ శ్రీనివాసరావు


కొత్తవలస: గనిశెట్టిపాలెంలో అవగాహన కల్పిస్తున్న కొత్తవలస సీఐ చంద్రశేఖర్

గంట్యాడ: మండలంలోని బుడతానపల్లి గ్రామంలో ప్రజలకు ఎన్నికల నిబంధనలపై విజయనగరం రూరల్ సీఐ ఎం.శ్రీనివాసరావు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలం తా సహకరించాలని కోరారు. గొడవలు, కొట్లాటలకు దూరంగా ఉండాలని, ప్రలోబాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాల ని సూచించారు. ఎస్ఐ సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రజలంతా సహకరించాలని కొత్తవలస సీఐ ఎస్.చంద్రశేఖర్ కోరారు. గనిశెట్టిపాలెం గ్రామం లో ఎన్నికల నియమావళి, తదితర అంశాలపై గ్రామస్తులకు మంగళవారం రాత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేప థ్యంలో అనవసరంగా గొడవులు పడవద్దని, కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచ్ జామి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతల పండగ


కొత్తవలస: రెల్లి గ్రామ దేవత బంగారమ్మతల్లి ఘటాలను మోస్తున్న ఎమ్మెల్యే కడుబండి


వేపాడ: సోంపురంలో ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

కొత్తవలస: మండలంలోని రెల్లి గ్రామంలో బంగారమ్మతల్లి పండగను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఘటాలను మేళతాళాలతో ఊరేగించారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అమ్మవారి ఘటాలను నెత్తిన పెట్టుకొని మోశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ ఎన్. గోపమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు. అలాగే గొల్లలపాలెం గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం గంగ మ్మతల్లి గావు పండగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ముత్యాలమ్మ తీర్థం

వేపాడ: మండలంలోని సోంపురంలో మూడు రోజుల పాటు నిర్వహించిన గ్రామదేవత ముత్యాలమ్మ తీర్థం మంగళవారంతో ముగిసింది. అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించి, విజేతలకు గ్రామపెద్దలు బహుమతులు అందజేశారు.

ఉల్లాసంగా గుర్రాల పరుగు ప్రదర్శన

వేపాడ: మండలంలో చినగుడిపాల పంచాయతీ బోజంకివానిపాలెం గ్రామంలో తీర్థం సందర్భంగా మంగళవారం సాయంత్రం డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, సర్పంచ్ బోజంకి రామునాయుడు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన గుర్రాల పరు గు ప్రదర్శన ఉల్లాసంగా సాగింది. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన 12 గుర్రాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. వరుస అయిదు స్థానాల్లో నిలిచిన గుర్రాల యజమానులకు గ్రామపెద్దలు నగదు బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ టి.వి.రమణ,ఉపసర్పంచ్ పెదనాయుడు, బి.సింహాచలంనాయుడు, జగ్గునాయుడు పాల్గొన్నారు.


కొత్తవలస: గొల్లలపాలెంలో గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

వలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చడం దారుణం



గజపతినగరం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

- వలంటీర్లపై అనుచిత వాఖ్యలు తగవు
- శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిపై ఈసీ చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్య

కొత్తవలస/గజపతినగరం: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చడం దారుణమని ఎస్.కోట, గజపతినగరం ఎమ్మె ల్యేలు కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్య, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు అన్నారు. కొత్తవలస మండలంలోని అర్థన్నపాలెం గ్రామ సమీపంలోని తన క్యాంపు ఆఫీస్‌లో నెక్కల నాయుడుబాబుతో కలిసి ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి, గజపతినగరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య మంగళవారం విలేకరుల స మావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చుతూ అవమా నకరంగా మాట్లాడిన శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిపై సుమోటోగా కేసు నమోదు చేసి ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పింఛన్లు, పథకాల అందజేయడంలో పైసా అవినీతి లేకుండా, పారదర్శ కంగా సేవలు అందిస్తున్న వలంటీర్లను ప్రజలు తమ సొంత బిడ్డల్లా ఆదరిస్తుంటే టీడీపీ, జనసేన నాయకులు మాత్రం వారిని తరచూ అవమానిస్తుండడం బాధాకరమని అన్నారు. శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి తన వాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో టీడీపీ నాయకులు అంతా ఇళ్లకే పరిమితం అయితే ప్రాణాలనుపణంగా పెట్టి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు, పథకాలను, కోవిడ్ రోగులకు మందులు అందించారని గుర్తు చేశారు. వలంటీర్లు ఎక్కడైనా టీడీపీ సానుభూతిపరులకు పథకాలు ఇవ్వ కుండా ఆపారని టీడీపీ నాయకులు రుజువు చేయగలరా అని ప్రశ్నించారు. టీడీపీ,జనసేన అధినేతల వక్రబుద్ధినే ఆపార్టీల అభ్యర్థులు పునికిపుచ్చుకుని వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. విలేకరుల సమావేశంలో కొత్తవలస జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, నాయకులు పల్లా భీష్మ, పెదిరెడ్ల సూరిబాబు, జి.త్రిమూర్తులు,ఎస్.గణేష్, గజపతినగరంలో ఆ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, రేగ సురేష్, కనకల సుబ్రహ్మణ్యం,గొర్లె సత్యం, అప్పలనాయుడు, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ పాల్గొన్నారు.


కొత్తవలస: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,నెక్కల నాయుడుబాబు

29న జాబ్ మేళా

శృంగవరపుకోట: స్థానిక ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ లాబొరేటరీస్‌లో ఉద్యోగాలకు 2023–24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, లేదా బైపీసీ పూర్తి చేసిన వారు అర్హులని, శ్రీకృష్ణ ఫార్మాస్యూటికల్స్‌లో ఉద్యోగాల కోసం 2019–2024 మధ్య డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరవ్వాలనుకునే వారు 29వ తేదీ ఉదయం 10గంటలకు తమ విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు.

మే 1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- ఈ నెల 30లోగా శిబిరాల నిర్వహణకు ప్రతిపాదనలు ఆహ్వానం

విజయనగరం: విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికితీసేందుకు ఏటా నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఈ ఏడాది మే1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొనేందుకు 8 నుంచి 14 సంవత్సరాలలోపు వయస్సుగల బాల, బాలికలు అర్హులుగా పేర్కొన్నా రు. వివిధ క్రీడాంశాల్లో క్రీడా శిబిరాల నిర్వహణకు ఆసక్తి గల క్రీడా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, కోచ్‌లు ఈనెల 30వ తేదీలోగా ప్రతిపాదనలు అందజేయాలని కోరారు. ఆసక్తి గల నిర్వాహకులు రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య రాజీవ్ క్రీడా మైదానం ప్రాంగణంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు సెల్: 8074116276, 9491767327 నంబర్ల ను సంప్రదించాలని కోరారు.

సత్తా చాటిన కౌముది విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శాంతి

శృంగవరపుకోట: స్థానిక మొహంతీస్ కౌముది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రియేటివ్ మైండ్స్ పోటీల్లో సత్తాచా టారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మొహంతి మంగళవారం తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న హైదరాబాద్‌కు చెందిన ఈ–అభ్యాస్ అకాడమీ రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెట్టేలా కల్పనాచావ్లా సృజ నాత్మక పోటీలను సైన్స్‌డే నాడు నిర్వహించారు. 258 ప్రాజెక్టులు ఎంపికై పోటీలకు అర్హత సాధించగా ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి కౌముది స్కూల్ 7వ తరగతి విద్యార్థి ఎస్.షణ్ముఖ సత్యమనోజ్ తయారు చేసిన ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది. 8వ తరగతి విద్యార్థి ఎస్.తేజశ్రీ ప్రాజెక్టు ద్వితీయ స్థానం, 5వ తరగతి విద్యార్థిని పి.మీనాక్షి తయారు చేసిన ప్రాజెక్టు తృతీయ స్థానంలో నిలిచిందని చెప్పారు. తొలి మూడు స్థానాలు సాధించిన వీరిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బం ది అభినందించారు. వీరిని ఏప్రిల్ 7న గుంటూరులో నిర్వహించనున్న ఈ–అభ్యాస్ మహోత్సవంలో ఆ సంస్థ సన్మానించనుందని, ఈ మేరకు ఆహ్వానాలు అందాయని తెలిపారు.

నేటి నుంచి ఎమ్మెల్యే బొత్స ఎన్నికల ప్రచారం

దత్తిరాజేరు: గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య బుధవారం ఎన్నికల ప్రచారాన్ని విజయరాంపురంలో ప్రారంభించనున్నారని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని బంగారమ్మతల్లి గుడిలో ఎమ్మెల్యే పూజలు చేసిన తర్వాత ఇంటింట ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. అనంతరం షికారుగంజి.రామచంద్రాపురం గ్రామాల్లో ప్రచారం ఉంటుందని, వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఏకగ్రీవంగా ఆర్టీసీ ఈయూ నూతన కార్యవర్గం


నూతన కమిటీగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారావు, జిల్లా కార్యదర్శి జి.రవికాంత్

విజయనగరం అర్బన్: ఏపీపీటీడీ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) జిల్లా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు పర్యవేక్షణలో అమర్ భవనంలో మంగళవారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా కె.కృష్ణారావు (ఎస్.కోట డిపో), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీవీకేఎస్ నారాయణ, జిల్లా కార్యదర్శిగా జి.రవికాంత్, కోశాధికారిగా సీహెచ్ పట్నాయక్‌తో పాటు మరో ఆరుగురి సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి, జోనల్ కార్యదర్శి బి.కృష్ణమూర్తి, జోన్ నాయకులు కె.వి.రమణ, ఎం.సత్యవతి, బి.జనార్దనతో పాటు ఉమెన్ కమిటీ జిల్లా నాయకురాలు డి.అరుణ పాల్గొన్నారు.